ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 03.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రాచీన బౌద్ధ ధర్మానికి సంబంధించిన కీలక అవశేషాల ప్రదర్శనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూ ఢిల్లీ లో ప్రారంభించారు.
2. ఛత్తీస్ గఢ్ బీజాపూర్ జిల్లాలో ఈ రోజు జరిగిన ఎనకౌంటర్ లో ఇద్దరు మావోయిస్ట్ లు మరణించారు.
3. పశ్చిమ బెంగాల్‌లోని మూడు ఆదివాసీ తెగలకు చెందిన ఓటర్లను తుది ఓటర్ల జాబితాలో బేషరతుగా చేర్చాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది.
4. మహిళా విద్య కోసం జీవితం అంకితం చేసిన సావిత్రి బాయ్ ఫూలే జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ఘనంగా నివాళి అర్పించారు.

---------------------------

**DAY PM- RELICS EARLY**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు న్యూఢిల్లీలోని రాయ్ పిథోరా సాంస్కృతిక సముదాయంలో గౌతమ బుద్ధునికి సంబంధించిన పవిత్ర పిప్రహ్వా అవశేషాలపై ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రదర్శనను ప్రారంభించారు. "ది లైట్ అండ్ ది లోటస్: రెలిక్స్ ఆఫ్ ది అవేకెన్డ్ వన్" అనే పేరుతో నిర్వహించిన ఈ ప్రదర్శనలోని వివిధ విభాగాలను ప్రధాని సందర్శించారు. 1898లో కనుగొనబడిన పిప్రహ్వా అవశేషాలు, ప్రాచీన బౌద్ధ ధర్మానికి సంబంధించిన అత్యంత ప్రాముఖ్యత గల పురావస్తు సంపదగా గుర్తింపు పొందాయి. ఇవి గౌతమ బుద్ధునితో నేరుగా సంబంధం ఉన్న అత్యంత ప్రాచీన అవశేషాలలో ఒకటిగా పరిగణించబడుతున్నాయి. పిప్రహ్వా ప్రాంతం ప్రాచీన కపిలవస్తుతో అనుసంధానమై ఉందని పురావస్తు ఆధారాలు సూచిస్తున్నాయి.

భగవాన్ బుద్ధుడు సంయాసానికి ముందు తన ప్రారంభ జీవితాన్ని గడిపిన ప్రాంతంగా కపిలవస్తు ప్రసిద్ధి చెందింది.

శతాబ్ద కాలం తర్వాత తిరిగి స్వదేశానికి తీసుకువచ్చిన పిప్రహ్వా అవశేషాలను తొలిసారిగా ఈ ప్రదర్శనలో ఉంచారు. న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం, కోల్‌కతాలోని ఇండియన్ మ్యూజియంలో ఉన్న ఈ అవశేషాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. భారతదేశానికి భగవాన్ బుద్ధుని బోధనలతో ఉన్న ప్రాచీన నాగరికతా సంబంధాలను ఈ ప్రదర్శన ప్రతిబింబిస్తోందని ఒక ప్రకటనలో తెలియచేశారు. దేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉన్న విషయాన్ని ఈ కార్యక్రమం చాటుతోందని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**ECI-WB VOTERS**

పశ్చిమ బెంగాల్‌లోని మూడు ఆదివాసీ తెగలకు చెందిన ఓటర్లను తుది ఓటర్ల జాబితాలో బేషరతుగా చేర్చాలని భారత ఎన్నికల సంఘం నిర్ణయించింది. బిర్హోర్, టోటో, సబర్ తెగలకు చెందిన ఓటర్లు ఎలాంటి పత్రాలు సమర్పించకుండానే ఓటర్ల జాబితాలో నమోదు అవుతారని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఈ నిర్ణయాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పశ్చిమ బెంగాల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం తెలిపింది. సంబంధిత బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారుల ద్వారా ఈ తెగలకు చెందిన ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించింది. ఇదే సమయంలో, ఓటర్ల జాబితాల్లో నకిలీ లేదా లేని పేర్లు అక్రమంగా చేర్చిన ఆరోపణలపై సస్పెండ్ అయిన ఐదుగురు రాష్ట్ర అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని భారత ఎన్నికల సంఘం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రత్యేక ఓటర్ల సవరణలో భాగంగా జరిగిన ఎన్‌మరేషన్ దశలో, ఈ అధికారులు

అక్రమంగా ఓటర్ల పేర్లు చేర్చినట్లు ఆరోపణలు ఉన్నాయని ఎన్నికల సంఘ వర్గాలు వెల్లడించాయి.

**NSD**

---------------------------

**Grok AI**

సోషల్ మీడియా వేదిక ఎక్స్ (X)కు అసభ్యకర కంటెంట్‌ను తొలగించాలని ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ నోటీసు జారీ చేసింది. గ్రోక్ ఏఐ (Grok AI)ను దుర్వినియోగం చేసి అసభ్య కంటెంట్‌ను సృష్టించి, షేర్ చేసుకుంటారన్న అంశంపై ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినట్లు వర్గాలు తెలిపాయి. ఎక్స్ ఇండియా ఆపరేషన్స్ చీఫ్ కంప్లయన్స్ ఆఫీసర్‌కు పంపిన లేఖలో, గ్రోక్ ఏఐ సేవలను వినియోగదారులు దుర్వినియోగం చేస్తూ నకిలీ ఖాతాలను సృష్టించి, మహిళలకు సంబంధించిన అసభ్యమైన, అవమానకరమైన లేదా అశ్లీల చిత్రాలు, వీడియోలను హోస్ట్ చేయడం, సృష్టించడం, ప్రచురించడం లేదా షేర్ చేసుకోవడం జరుగుతోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. సమాచార సాంకేతిక చట్టం–2000 ఐటీ నిబంధనలు–2021 కింద ఉన్న నియంత్రణా నిబంధనలను ఈ వేదిక పాటించడం లేదని తెలిపింది. ఐటీ నిబంధనలు–2021కు అనుగుణంగా వ్యవహరించడం ఐచ్ఛికం కాదని, తప్పనిసరిగా పాటించాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

**NSD**

---------------------------

**NCB**

సౌదీ అరేబియాకు ప్రయాణించే భారతీయులకు, మందులు తీసుకెళ్లే ముందు అవసరమైన అనుమతులు పొందాలని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సూచించింది. వ్యక్తిగత వినియోగానికి ఉద్దేశించిన మందులను దేశంలోకి తీసుకెళ్లే లేదా బయటకు తీసుకెళ్లే వారికి

ముందస్తు అనుమతి పొందేందుకు సౌదీ అరేబియా ఎలక్ట్రానిక్ సేవల వేదికను ప్రారంభించిన నేపథ్యంలో ఈ సూచనలు జారీ చేసినట్లు ఎన్‌సీబీ తెలిపింది.

**NSD**

----------------------------

**CHHATTISGARH-MAOIST**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో ఈ రోజు భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. బసగూడ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికి ఉందన్న గూఢచారి సమాచారం అందడంతో జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం గాలింపు చేపట్టినట్లు పోలీసులు చెప్పారు. గగన్‌పల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఉదయం నుంచే ఇరుపక్షాల మధ్య ఎదురు కాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు సంఘటనా స్థలం నుంచి ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

**NSD**

----------------------------

**PM- SAVITRIBAI PHULE**

మహిళా విద్య కోసం జీవితం అంకితం చేసిన సావిత్రి బాయ్ ఫూలే జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి ఘనంగా నివాళి అర్పించారు. సామాజిక మాధ్యమంలో చేసిన పోస్టులో, సేవా భావన విద్య ద్వారా సమాజాన్ని మార్చు దిశగా నడిపించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన ఉద్యమకారిణిగా దేశం ఆమెను స్మరించుకుంటోందని మోదీ తెలిపారు. సమానత్వం, న్యాయం, కరుణ వంటి విలువలకు సావిత్రిబాయి ఫూలే కట్టుబడి పని చేశారని పేర్కొన్నారు. సామాజిక మార్పుకు విద్యే అత్యంత శక్తివంతమైన సాధనమని ఆమె విశ్వసించారని, జ్ఞానం అభ్యాసం ద్వారా జీవితాలను రూపాంతరం చేయడంపై ఆమె దృష్టి సారించారని మోదీ అన్నారు.

తొలి మహిళా స్వాతంత్ర్య సమరయోధురాలు రాణి వేలూ నాచియార్ జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు ఆమెకు నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమం పోస్టులో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, వీరమంగై రాణి వేలూ నాచియార్ వలస పాలనకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యవంతమైన పాలకురాలు, దూరదృష్టి కలిగిన నాయకురాలని కొనియాడారు. ఆమె సాహసం, శౌర్యం వ్యూహాత్మక నైపుణ్యం అసాధారణ నాయకత్వాన్ని గుర్తు చేసుకోవాలని, ఈనాటికీ స్ఫూర్తి కలిగిస్తూనేయని చెప్పారు. ప్రధానమంత్రి మోదీ తన సందేశంలో లస దోపిడీకి వ్యతిరేకంగా రాణి వేలూ నాచియార్ పోరాటానికి దిగారని, భారతీయుల స్వయంపాలన హక్కును ఆమె ఘనంగా చాటారని పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**VP- TRIBUTE- VEERAPANDIYA**

స్వాతంత్ర్య సమర యోధుడు వీరపాండ్య కట్టబొమ్మన్ జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమంలో చేసిన పోస్టులో, వలస పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా ఎదురొడ్డి నిలిచిన వీరపాండ్య కట్టబొమ్మన్ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారని ఉపరాష్ట్రపతి పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**MP-DRINKING WATER**

ఇండోర్‌లో కలుషిత తాగునీటి ఘటనకు సంబంధించి మధ్యప్రదేశ్ ప్రభుత్వం కఠిన పరిపాలనా చర్యలు తీసుకుంది. పౌరుల ఆరోగ్య విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ స్పష్టం చేశారు. సాధారణ పరిపాలనా విభాగం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఒక అధికారిని తక్షణమే పదవి

నుంచి తొలగించారు. మరో ముగ్గురు అధికారులకు వేర్వేరు కొత్త నియామకాలు ఇచ్చారు. అదనపు కమిషనర్ రోహిత్ సిసోడియాను ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి బదిలీ చేసి, మధ్యప్రదేశ్ ప్రభుత్వ రైతు సంక్షేమం మరియు వ్యవసాయ అభివృద్ధి శాఖలో అండర్ సెక్రటరీగా నియమించారు. ఆకాష్ సింగ్, ప్రఖర్ సింగ్, ఆశిష్ కుమార్ పాఠక్‌లను ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అదనపు కమిషనర్లుగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటి సరఫరా జరిగేలా కఠిన పర్యవేక్షణతో పాటు సరిదిద్దు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**NSD**

---------------------------

**IMD WEATHER**

ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీగఢ్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నెల 9వ తేదీ వరకు ఘనమైన పొగమంచు పరిస్థితులు కొనసాగనున్నట్లు భారత వాతావరణ శాఖ రెడ్ కలర్ హెచ్చరిక జారీ చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన చలిగాలులు, ఉత్తరాఖండ్‌లో నేలపై మంచు ఏర్పడే పరిస్థితులు ఉండవచ్చని ఐఎండీ తెలిపింది. బిహార్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం వరకు 'కోల్డ్ డే' పరిస్థితులు కొనసాగుతాయని పేర్కొంది.

ఘనమైన పొగమంచు కారణంగా ఈ రోజు జాతీయ రాజధాని ఢిల్లీతో పాటు ఎన్సీఆర్ ప్రాంతంలో విమానాలు, రైళ్లు అంతరాయాలకు గురయ్యాయి. ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో తక్కువ దృశ్యమానత కారణంగా 72 విమానాలు రద్దయ్యాయని ఢిల్లీ విమానాశ్రయ అధికారులు తెలిపారు. ఢిల్లీ డివిజన్ భారతీయ రైల్వే పరిధిలోని పలు ఢిల్లీ వెళ్లే రైళ్ల రాకపోకలు కూడా ప్రభావితమయ్యాయని, సుమారు 8 రైళ్లు మూడు గంటలకుపైగా ఆలస్యమయ్యాయని రైల్వే అధికారులు తెలిపారు.

ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి నాణ్యతలో గణనీయమైన మెరుగుదల కనిపించడంతో, గాలి నాణ్యత నిర్వహణ కమిషన్‌కు చెందిన గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ ఉపసమితి, జీఆర్‌ఏపీ

మూడో దశను తక్షణమే ఉపసంహరించుకుంది. అనుకూల వాతావరణ పరిస్థితులు మరియు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ స్థాయిల్లో నిరంతర తగ్గుదల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు మా ప్రతినిధి తెలిపారు.

**NSD**

---------------------------

**BS DP-1 03/01/2026**

**DAY PM- RELICS EARLY**

Prime Minister Narendra Modi today inaugurated the Grand International Exposition of Sacred Piprahwa Relics related to Bhagwan Buddha, titled, The Light and the Lotus: Relics of the Awakened One at the Rai Pithora Cultural Complex in New Delhi. The Prime Minister also visited the diferent section of the Exposition related to Lord Buddha.

Discovered in 1898, the Piprahwa relics hold a central place in the archaeological study of early Buddhism. These are among the earliest and most historically significant relic deposits directly connected to Bhagwan Buddha. Archaeological evidence associates the Piprahwa site with ancient Kapilavastu, widely identified as the place where Bhagwan Buddha spent his early life prior to renunciation.The Exposition brings together, for the first time, the Piprahwa relics repatriated after more than a century from Piprahwa that are preserved in the collections of the National Museum, New Delhi, and the Indian Museum, Kolkata.

The exposition highlights India’s deep and continuing civilizational link with the teachings of Bhagwan Buddha and reflects the Prime Minister’s commitment to preserve India’s rich spiritual and cultural heritage. The recent repatriation of these relics has been achieved through sustained government effort, institutional cooperation and innovative public-private partnership.

**<><> Akshit/ Ph/ Anand 1152**

**BS** **DP-I**
**03.01.26**

**VP- TRIBUTE- VEERAPANDIYA**

Vice President CP Radhakrishnan today paid tributes to Veerapandiya Kattabomman on his birth anniversary. In a social media post, Mr Radhakrishnan said, Veerapandiya Kattabomman was a brave son of the soil whose courage and defiance against colonial oppression became a beacon of country's freedom movement. Mr Radhakrishnan said Veerapandiya Kattabomman's indomitable spirit, supreme sacrifice, and unwavering commitment to honour and self-respect continue to inspire generations, strengthening the values of patriotism and nation's pride.

**<><>ADITYA/1031HRS**

**SJ** **MP I**
**03.01.26**

**PM- SAVITRIBAI PHULE**

Prime Minister Narendra Modi paid tribute to Savitribai Phule on her birth anniversary today. In a social media post, Mr Modi said that the nation is remembering a pioneering woman whose life was dedicated to transforming society through service and education. He added that Savitribai Phule was committed to the principles of equality, justice, and compassion. Mr Modi also noted that Savitribai Phule believed that education is the most powerful instrument for social change and focused on transforming lives through knowledge and learning.

**<><>ADITYA/0814HRS**

**BS** **DP-I** **03.01.2026**

**ECI-WB VOTERS**

The Election Commission of India has decided that the voters from three aboriginal tribes or primitive tribes will be automatically enlisted in

the final voters' list of West Bengal. The voters from these three communities will not be required to furnish any document for that purpose.

According to the official sources of Chief Electoral Officer of West Bengal, these aboriginal tribes or primitive tribes are Birhor, Toto, and Sabar. Following the Commission's instruction, the District Magistrates, as well as the District Electoral Officers, have asked the Block Development Officers to provide details of the voters from these three aboriginal tribes in their respective areas.

**Bhupendra/IANS/1138**

**BHUPENDRA** **DP-I**
**03.01.2026**

**IMD WEATHER - DAY**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for dense fog conditions over Delhi, Haryana, Punjab, Chandigarh and Uttar Pradesh till 9th of this month. The weather agency has also predicted cold wave conditions at isolated places Himachal Pradesh and ground frost conditions over Uttarakhand. The IMD said that cold day conditions will prevail at isolated pockets over Bihar till Monday.

Several flights and trains experienced disruptions due to dense fog conditions in the National Capital and NCR region today. Delhi Airport said, 72 flights were cancelled due to low visibility at Indira Gandhi International Airport. The Delhi Division of Indian Railways said that the movement of several Delhi-bound trains was also affected today. It said around 8 trains were delayed by more than 3 hours.

As the air quality showing a marked improvement across Delhi-NCR, the Sub-Committee on the Graded Response Action Plan of the Commission for Air Quality Management has Revoked Stage-III of GRAP with immediate effect.

**<><>NITIKA/1216**

**Grok AI**

Ministry of Electronics and Information Technology has issued a notice to social media platform X, asking it to remove obscene content. Sources said government has raised concerns over the misuse of Grok AI to create and share obscene content. In its letter to the Chief Compliance Officer of X, India Operation, the Ministry said the service of Grok AI is being misused by users to create fake accounts to host, generate, publish or share obscene images or videos of women in derogatory or vulgar manner. It said the regulatory provisions under the Information Technology Act, 2000 and IT Rules, 2021 are not being adhered to by the platform. The Ministry stressed that compliance with the IT Act and the IT Rules, 2021 is not optional.

**<><><>**

Vice President C. P. Radhakrishnan and Prime Minister Narendra Modi today paid tribute to India's first female freedom fighter Rani Velu Nachiyar on her birth anniversary. In a social media post, Mr Radhakrishnan said that Veeramangai Rani Velu Nachiyar was a courageous ruler and a visionary leader who stood steadfast against colonial domination, exemplifying valour, strategic acumen, and exceptional leadership.

Meanwhile, Prime Minister Modi said that Rani Velu Nachiyar rose against colonial oppression and asserted the right of Indians for self governance. He added that her commitment to good governance and cultural pride is also admirable. Mr Modi also said that Rani Velu Nachiyar sacrifice and visionary leadership will keep motivating generations.

**BHUPENDRA : SAPNA** **DP-I**
**03.01.2026**

**CHHATTISGARH-MAOIST**

In Chhattisgarh, two maoists have been killed in an encounter with security forces in Bijapur district today. According to the police, a team of the District Reserve Guard was dispatched after receiving intelligence inputs about the presence of Maoists in the Basaguda area of the district.

The encounter took place this morning in the forest near Gaganpalli village. Intermittent firing has been continuing from both sides since morning.

**<><><>VIKALP SHUKLA/RAIPUR/MAIL/1105 HRS**

**BHUPENDRA :: AARTI DP- I**
**03.01.2026**

**MP-DRINKING WATER**

The Madhya Pradesh government has taken strict administrative action in connection with the incident of contaminated drinking water in Indore. Chief Minister Dr. Mohan Yadav has made it clear that there will be no compromise with the health of citizens.

According to the order issued by the General Administration Department, one officer posted in the Indore Municipal Corporation has been removed from the post with immediate effect, while three officers have been given separate new postings. Additional Commissioner Rohit Sisodia has been shifted from the Indore Municipal Corporation and posted as Under Secretary in the Farmer Welfare and Agriculture Development Department of the Madhya Pradesh government. Akash Singh, Prakhar Singh and Ashish Kumar Pathak have been appointed as Additional Commissioners of the Indore Municipal Corporation. The Chief Minister has also directed strict monitoring and corrective measures to ensure the supply of clean and safe drinking water across the state.

**<><><>**
**VIPIN KUMAR MISHRA/ BHOPAL/ MAIL/1019 HRS**

**NCB**
The Narcotics Control Bureau (NCB) has advised Indian travellers to obtain the necessary approvals for carrying medicines before travelling to Saudi Arabia. This comes after Saudi Arabia introduced an electronic service platform for obtaining prior permission for the clearance of medicines intended for personal use by individuals entering or leaving the country.